జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు



తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 191 | SANDESHAM TIMES | ఆదివారం 07 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.


# పరకామణి చోరీ చిన్న దొంగతనమా?

## సెటిల్ చేయడానికి జగన్ ఎవరు?: సీఎం చంద్రబాబు ఫైర్

- పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్న చంద్రబాబు
- బాబాయి హత్య తరహాలోనే దేవుడి సొమ్ముతో సెటిల్మెంట్లా అని ఫైర్......
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టీకరణ
- నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు......


మిగతాది 2 లో...

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. "బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి, ఇప్పుడు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం కంటే ఘోరం ఉంటుందా?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి చెల్లించాడు కదా, తప్పేముందని జగన్ వాదించడం అనైతికమని అన్నారు. "భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి? రూ.72 వేలు అనేది చిన్న మొత్తమే కావచ్చు, కానీ దేవుడి హుండీలో చోరీ చేయడం చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా?" అని చంద్రబాబు నిలదీశారు. కోట్ల మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడటం ఘోరమని, జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని తెలిపారు.

**నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించింది**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి మొహమాటాలకు తావులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రశాంతంగా ఉండే ప్రాంతాలను సైతం నేరమయం చేసిందని, నేరస్తులను పెంచి పోషించిందని ఆరోపించారు.





# ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటాం

## ఎయిర్‌లైన్స్‌కు మంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరిక

- ఇండిగో విమాన సర్వీసులు డౌన్
- ఇదే అదనుగా ఛార్జీలు పెంచేసిన ఇతర ఎయిర్ లైన్స్ సంస్థలు
- హెచ్చరిక ప్రకటన జారీ చేసిన కేంద్రం

మిగతాది 2 లో...

**జాతీయం, సందేశం టైమ్స్ :** ఇండిగో విమాన సర్వీసులు అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో... కొన్ని విమానయాన సంస్థలు అడ్డగోలుగా ఛార్జీలు పెంచడంపై



# రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదన్న ఆర్థిక మంత్రి

- ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనన్న నిర్మలా సీతారామన్
- డాలర్ తో పోలిస్తే రికార్డు స్థాయిలో పడిపోయిన రూపాయి విలువ
- సమీప భవిష్యత్తులో రూ.91 మార్క్ తాకనుందని అంచనా

**జాతీయం, సందేశం టైమ్స్ :** అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90 కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ.91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ఈ విషయంపై స్పందించారు.



# గిరిజనుల ఆదాయ మార్గాలు పెంచడంపై పవన్ కీలక ఆదేశాలు

## ఎకో టూరిజం, ఉద్యాన పంటల ద్వారా ఉపాధి కల్పనకు సూచన

**ఉపాధి హామీ పథకంతో ఉద్యాన పంటల అనుసంధానం**

**ఏజెన్సీలో సినిమా షూటింగ్‌లను ప్రోత్సహించాలని దిశానిర్దేశం**

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** అడవిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనుల ఆదాయ మార్గాలను పెంచే దిశగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా

మిగతాది 2 లో...



# లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ నేతలకు ఎదురుదెబ్బ

**చెవిరెడ్డి భాస్కరరెడ్డి సహా నలుగురి బెయిల్ పిటిషన్ల కొట్టివేత**

**నిందితులకు డిసెంబర్ 19 వరకు రిమాండ్ పొడిగించిన ఏసీబీ కోర్టు**

**దర్యాప్తు దశలో బెయిల్ ఇస్తే కేసు ప్రభావితమవుతుందని ప్రాసిక్యూషన్ వాదన**



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డికి న్యాయస్థానంలో మరోసారి నిరాశే

మిగతాది 2 లో...

# నాకు న్యాయం చేయండి

## ప్రధాని మోదీకి పాకిస్థాన్ మహిళ విన్నపం

**భర్త తనను కరాచీలో వదిలేసి రెండో పెళ్లికి సిద్ధమయ్యాడని పాక్ మహిళ**

**న్యాయం చేయాలంటూ ప్రధాని నరేంద్ర మోదీకి వీడియో ద్వారా విజ్ఞప్తి**

**వీసా సమస్య ఉందని చెప్పి అత్తారి బార్డర్‌లో వదిలేశాడని ఆవేదన**

**భర్తను పాకిస్థాన్‌కు బహిష్కరించాలని మధ్యవర్తిత్వ కేంద్రం సిఫార్సు**

**ఘటనపై విచారణకు ఆదేశించిన ఇండోర్ కలెక్టర్**

**అంతర్జాతీయం, సందేశం టైమ్స్ :** తన భర్త తనను పాకిస్థాన్‌లో వదిలేసి, రహస్యంగా ఢిల్లీలో మరో పెళ్లికి సిద్ధమవుతున్నాడని ఓ పాకిస్థానీ మహిళ ఆరోపించారు. తనకు న్యాయం చేయాలంటూ ఆమె ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వీడియో

# లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ నేతలకు ఎదురుదెబ్బ

ఎదురైంది. ఆయనతో పాటు మరో ముగ్గురు నిందితులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లను విజయవాడ ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. అదే సమయంలో వీరి జ్యుడీషియల్ రిమాండ్‌ను ఈ నెల 19వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చెవిరెడ్డి భాస్కరరెడ్డి, వెంకటేశ్ నాయుడు, బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ కృష్ణలు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై న్యాయాధికారి భాస్కరరావు విచారణ చేపట్టారు. ఈ దశలో నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తుపై ప్రభావం పడుతుందని ప్రాసిక్యూషన్ తరఫున జేడీ రాజేంద్రప్రసాద్ వాదనలు వినిపించారు. నిందితుల పాత్రపై లోతుగా విచారణ జరుపుతున్నామని, కీలక ఆధారాలు సేకరించాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. అలానే, నిందితుల రిమాండ్ గడువు ముగియడంతో పోలీసులు వారిని విజయవాడ, గుంటూరు జైళ్ల నుంచి కోర్టులో హాజరుపరిచారు. ప్రాసిక్యూషన్ అభ్యర్థన మేరకు వారికి డిసెంబర్ 19 వరకు రిమాండ్ పొడిగిస్తూ జడ్జి ఉత్తర్వులిచ్చారు. అనంతరం వారిని తిరిగి కారాగారాలకు తరలించారు. ఇదే కేసులో బెయిల్‌పై ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డి, పైలా దిలీప్ కోర్టుకు హాజరు కాలేదు. వారి తరఫు న్యాయవాదులు గైర్హాజరు పిటిషన్ వేశారు. ఇదే కేసులో మనీ రూటింగ్ ఆరోపణలతో అరెస్టయిన రోణక్ కుమార్‌కు జైల్లో ఇంటి భోజనం, దోమతెర ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది కోరారు. దీనిపై ప్రత్యేకంగా పిటిషన్ దాఖలు చేయాలని సూచించిన న్యాయమూర్తి, విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

## రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదన్న ఆర్థిక మంత్రి

రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ.. రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. భారత రూపాయి మారకం విలువ ఇటీవల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఈ డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి, ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది మరియు విదేశాలలో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ ప్రయాణికుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. అయితే, బలహీనమైన రూపాయి భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ఎందుకంటే వారి ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో చౌకగా మారతాయి.

## ఉంగుటూరులో అంబేద్కర్ 69వ వర్ధంతి ఘన నివాళులర్పించిన సరిహద్దు ఆంతోని



**ఉంగుటూరు సందేశం టైమ్స్** కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న తాడిత పీడిత వర్గాల ప్రదాత ఈ దేశంలో అన్ని వర్గాలు ఇంత స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణం లో జీవించడానికి హక్కుల ప్రదాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఉంగుటూరు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉంగుటూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు సరిహద్దు ఆంతోని ఈ సందర్భంగా ఆంతోని మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ త్యాగం ఈ సృష్టి ఉన్నన్ని రోజులు సజీవంగా ఉంటుందని సమాజం కోసం తన కుటుంబాన్ని తన బిడ్డలను సమాజ మార్పు కోసం త్యాగం చేసిన మహా శీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని దేశంలో మహిళలకు హక్కులు కల్పించిన హక్కుల ప్రధాత తాడిత పీడిత వర్గాలకు దిక్సూచి వారు సూర్యచంద్రులు ఉన్నంతకాలం అంబేద్కర్ పేరు చరిత్రలో నిలిచిపోతుందని అంతోని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరణికోట సూర్యప్రకాష్, అమర్తల తేజ, జీవన్, పండు, గుండె కరుణాకర్, సందీప్, ధర్మతేజ, గుండె రాజ్ కుమార్, గోగులమూడి సుభాష్, బాలు తదితరులుపాల్గొన్నారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా దళిత నాయకుల నివాళులు



**గన్నవరం సందేశం టైమ్స్** గన్నవరం లో ఉమ్మడి జిల్లాల మాల మహానాడు అధ్యక్షుడు వీరాబతిని అమలదాసు ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా శనివారం నాడు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆమర్తల సోమేశ్వరరావు, గోగులమూడి రత్నం (స్టేట్ నాయకులు), ఉయ్యాల మరియమ్మ (జిల్లా జనరల్ సెక్రటరీ), రవితేజ (రైల్వే అధికారులు) సహా పలువురు అంబేద్కర్ వాదులు పాల్గొని గన్నవరం తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, “అంబేద్కర్ అందరివాడు%ౌ% ఈ రోజు ఉద్యోగాలు, పదవులు, పని గంటల విధానం, వేతన వ్యవస్థ ఎఇవన్నీ అంబేద్కర్ చూపించిన మార్గఫలితం. అందుకే ఆయన ఒక వర్గానికే కాదు, సమస్త భారత ప్రజలకూ చెందిన మహానుభావుడు” అని ముక్తకంఠంతో వెల్లడించారు.



# ఇప్పటికిప్పుడే చర్యలు తీసుకుంటాం



కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్రంగా స్పందించారు. అవకాశవాద ధరల విధానాలతో ప్రయాణికులను ఇబ్బంది పెట్టడాన్ని ఏమాత్రం సహించబోమని ఆయన స్పష్టం చేశారు. నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విమాన టికెట్ల ధరలను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ డేటా ద్వారా నిశితంగా గమనిస్తామని, ఇందుకోసం ఎయిర్‌లైన్స్ మరియు ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లతో నిరంతరం సమన్వయం చేసుకుంటామని తెలిపారు. ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడేందుకు తమ మంత్రిత్వ శాఖ కట్టుబడి ఉందని రామ్మోహన్ నాయుడు పునరుద్ఘాటించారు.

**కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రకటన**

ప్రస్తుతం కొన్ని ఎయిర్‌లైన్స్‌లో నెలకొన్న కార్యాచరణ అంతరాయాలను ఆసరాగా చేసుకుని, మరికొన్ని విమానయాన సంస్థలు టికెట్ ధరలను అసాధారణంగా పెంచినట్లు వచ్చిన ఫిర్యాదులను కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో, ప్రయాణికులను ఆర్థిక దోపిడీ నుంచి కాపాడేందుకు తన నియంత్రణ అధికారాలను ఉపయోగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా, ప్రభావితమైన అన్ని మార్గాల్లో విమాన ఛార్జీలు న్యాయబద్ధంగా, సహేతుకంగా ఉండేలా చూడటానికి కఠినమైన చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఓ ప్రకటన జారీ చేసింది. ఈ మేరకు అన్ని విమానయాన సంస్థలకు అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. టికెట్ ధరలపై ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట పరిమితులను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. పరిస్థితి పూర్తిగా చక్కబడేంత వరకు ఈ ధరల నియంత్రణ అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. మార్కెట్‌లో ధరల క్రమశిక్షణను కాపాడటం, కష్టాల్లో ఉన్న ప్రయాణికులను దోపిడీ నుంచి రక్షించడం ఈ నిర్ణయం యొక్క ముఖ్య ఉద్దేశం. అత్యవసరంగా ప్రయాణించాల్సిన వృద్ధులు, విద్యార్థులు, రోగులు వంటి వారు ఈ సమయంలో అధిక ఛార్జీల కారణంగా ఆర్థిక ఇబ్బందులకు గురికాకూడదనే లక్ష్యంతో ఈ చర్యలు తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ వివరించింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రయాణికులకు భారీ ఊరట లభించనుంది.

# గిరిజనుల ఆదాయ మార్గాలు పెంచడంపై పవన్ కీలక ఆదేశాలు



అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు. గిరిజన అభివృద్ధి, ఎకో టూరిజం, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. అటవీ, ఆర్గానిక్ ఉత్పత్తులకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, వాటి తయారీ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా గిరిజనుల ఆదాయాన్ని గణనీయంగా పెంచవచ్చని పవన్ తెలిపారు. అదేవిధంగా, ఏజెన్సీలోని జలపాతాలు, అటవీ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి ఎకో టూరిజం ద్వారా స్థానిక యువతకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యాన పంటల సాగును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. దీనివల్ల రైతులకు, కూలీలకు ప్రయోజనం చేకూరుతుందని, ఏజెన్సీలో ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాల్లో సినిమా, ఓటీటీ ప్రాజెక్టుల షూటింగ్‌లను ప్రోత్సహించడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించవచ్చని తెలిపారు. గంజాయి సాగు నిర్మూలన అంశంపై కూడా సమీక్షించిన పవన్, గిరిజనులు ఆ వైపు వెళ్లకుండా వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గిరిజన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ప్రతి నెలా నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. అధికారుల సమన్వయంతో గిరిజనుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# నాకు న్యాయం చేయండి



ద్వారా విజ్ఞప్తి చేశారు. కరాచీకి చెందిన నికితా నాగ్‌దేవ్ అనే మహిళ, తన భర్త విక్రమ్ నాగ్‌దేవ్‌పై ఈ తీవ్ర ఆరోపణలు చేశారు. నికితా కథనం ప్రకారం, ఇండోర్‌లో దీర్ఘకాలిక వీసాపై నివసిస్తున్న పాకిస్థాన్ మూలాలున్న విక్రమ్ నాగ్‌దేవ్‌తో ఆమెకు 2020 జనవరి 26న కరాచీలో హిందూ సంప్రదాయం ప్రకారం వివాహం జరిగింది. పెళ్లైన నెల తర్వాత, ఫిబ్రవరి 26న ఆమెను భారత్‌కు తీసుకొచ్చారు. అయితే, కొన్ని నెలలకే ‘వీసాలో సాంకేతిక సమస్య’ ఉందని చెప్పి, 2020 జూలై 9న అటారీ సరిహద్దు వద్ద తనను బలవంతంగా పాకిస్థాన్‌కు పంపించేశాడని ఆమె ఆరోపించారు. అప్పటి నుంచి తనను తిరిగి భారత్‌కు పిలిపించుకోవడానికి విక్రమ్ నిరాకరిస్తున్నాడని ఆమె వాపోయారు. పెళ్లై అత్తారింటికి వచ్చిన కొద్ది రోజులకే వారి ప్రవర్తనలో మార్పు వచ్చిందని నికిత తెలిపారు. తన భర్తకు తన బంధువుల్లో ఒకరితో వివాహేతర సంబంధం ఉందని తెలిసిందని, ఈ విషయం మామగారికి చెబితే, ‘అబ్బాయిలకు ఇలాంటివి సహజం, ఏమీ చేయలేం’ అని అన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. “ఈ రోజు నాకు న్యాయం జరగకపోతే, న్యాయవ్యవస్థపై మహిళలకు నమ్మకం పోతుంది. దయచేసి నాకు అండగా నిలవండి” అని ఆమె కరాచీ నుంచి విడుదల చేసిన వీడియోలో వేడుకున్నారు. తన భర్త ఢిల్లీకి చెందిన మరో మహిళను పెళ్లి చేసుకోబోతున్నాడని తెలియడంతో నికిత 2025 జనవరి 27న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కేసు మధ్యప్రదేశ్ హైకోర్టుచే అధికారం పొందిన సింధీ పంచ్ మధ్యవర్తిత్వ, న్యాయ సలహా కేంద్రం ముందుకు వచ్చింది. విచారణ అనంతరం మధ్యవర్తిత్వం విఫలమైంది. భార్యాభర్తలిద్దరూ భారత పౌరులు కానందున, ఈ కేసు పాకిస్థాన్ పరిధిలోకి వస్తుందని పేర్కొంటూ, విక్రమ్‌ను పాకిస్థాన్‌కు బహిష్కరించాలని ఆ కేంద్రం 2025 ఏప్రిల్ 30న సిఫార్సు చేసింది. గతంలో 2025 మే నెలలో ఇండోర్ సోషల్ పంచాయితీ కూడా విక్రమ్‌ను దేశం విడిచి పంపాలని సిఫార్సు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో, ఇండోర్ కలెక్టర్ ఆశిష్ సింగ్ ఈ విషయంపై విచారణకు ఆదేశించినట్లు ధృవీకరించారు. నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# పరకామణి చోరీ చిన్న దొంగతనమా?



నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. “ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు, విజయనగరం లాంటి జిల్లాల్లో గతంలో ఎలాంటి అధికారులను ఎస్పీలుగా నియమించినా సరిపోయేది. కానీ గత ఐదేళ్ల పాలనలో అక్కడ కూడా నేరస్తులు తయారయ్యారు. నెల్లూరులో ఏకంగా లేడీ డాన్లను తయారు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సంస్కృతిని పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. నేరస్తులను ఏరివేస్తాం, రౌడీలను అణిచివేస్తాం” అని హెచ్చరించారు.

**రాజధాని పనుల్లో వేగం... విద్యారంగంలో మార్పులు**

రాజధాని అమరావతి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, దీంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇటీవల తాను రైతులతో నిర్వహించిన సమావేశం సత్ఫలితాలనిచ్చిందని, రెండో దశ భూ సమీకరణకు కూడా రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు, ప్రభుత్వం సంతోషంగా ఉంటే కొందరికి మాత్రం కడుపు మండుతోందని పరోక్షంగా విమర్శించారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘మెగా పేరెంట్ టీచర్ మీటింగ్’ ఒక బ్రాండ్‌గా మారిందని, విద్యాశాఖలో నారా లోకేశ్ తీసుకువస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చంద్రబాబు వివరించారు.



# జోగిపేటలో అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా





**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 6డిసెంబర్** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జోగిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు తెలుపారు. ఈ కార్యక్రమంలో మాజీ %ూవీజ% చైర్మన్ డి.బి. నాగభూషణం, మాజీ ఎంపిపి రామ గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు అల్మాయి పేట మోగులయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోగులయ్య మాట్లాడుతూ అంబేద్కర్ గారు ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛగా జీవించే హక్కులు కల్పించిన మహోన్నత మహానుభావులు అని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ, అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు డి. వీరభద్ర రావు, చాపల సార శ్రీధర్, బిర్ల శంకర్, వుస నాగరాజు, పూర్ర సంతోష్, ఆకుల శంకర్, ధిలిఫ్ జైన్, శంకర్ రావు, పోచయ్య, పరిపూర్ణం, నర్సింలు, ఎండీ గోరె, రఫిక్, బబ్లూ, ఇమ్రాన్ ఖాన్, డి.శివ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అందుబాటులో ఉంచిన "అమ్మ ఒడి" వాహనాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి : 102 జిల్లా కోఆర్డినేటర్ ఇమామ్ పాషా




**సందేశం టైమ్స్ : సూర్యాపేట జిల్లా ప్రతినిధి** సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "అమ్మ ఒడి" వాహనం (102 సేవ) పై జిల్లాస్థాయి బృందం శుక్రవారం తనిఖీ నిర్వహించింది. ఈ సందర్భంగా 102 జిల్లా కోఆర్డినేటర్ షేఖ్ ఇమామ్ పాషా మాట్లాడుతూ, గర్భిణీలు ప్రసూతి ముందస్తు పరీక్షల కోసం, నెలవారీ టీకాల కోసం, అలాగే డెలివరీ అనంతరం సురక్షితంగా ఇంటికి చేరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అమ్మ ఒడి వాహన సేవలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు అత్యవసర వైద్య రవాణా సదుపాయాన్ని చేరవేయడమే ఈ సేవల ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలంటే అవగాహన పెంచుకోవడం అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సలీం, స్థానిక ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలపై సమస్యలు - ఫిర్యాదులకు జిల్లా సాధారణ పరిశీలకుల ప్రత్యేక హెల్ప్‌లైన్




సూర్యాపేట జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా, శాంతియుత వాతావరణంలో జరగేందుకు ప్రజల సహకారం అత్యవసరమని జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి రవి నాయక్ అన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి సమస్యలు, ఫిర్యాదులు, సమాచారాన్ని నేరుగా తన వ్యక్తిగత ఫోన్ నెంబర్ 9676845846 కు సమాచారం ఇవ్వాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఆ నియమావళి ఉల్లంఘనలు, వివాదాస్పద పరిస్థితులు, అనుమానాస్పద కదలికలు కనిపించిన వెంటనే తనకు తెలియజేయాలని పరిశీలకులు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగేందుకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉన్నాయని, ప్రజల సహకారం మరింత కీలకమని రవి నాయక్ తెలిపారు.

# మర్వేల్లిలో శ్రీ భ్రమరాంబ కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి ద్వితీయ వార్షికోత్సవాలు ఘనంగా



**సందేశం టైమ్స్ :అందోల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 6** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మర్వేల్లి గ్రామంలో శ్రీ భ్రమరాంబ కేతమ్మ సమేత మల్లికార్జున స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవాలు శనివారం విశేషంగా జరిగాయి. రెండవ రోజు ఉదయం స్వస్తి పుణ్యవచనం, మహాగణపతి పూజ, సంప్రోక్షణ, గోపూజలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. తరువాత యాగశాల ప్రవేశం, గురువందనం, మండప దేవత మరియు విశేష దేవతా పూజలు నిర్వహించారు. అగ్ని ప్రతిష్ఠ అనంతరం రుద్రహోమం, దేవీ హోమం భక్తి శ్రద్ధలతో సాగాయి. పూర్ణాహుతితో హోమ కార్యక్రమాలు ముగిశాయి. మహా మంగళహారతి, మంత్రపుష్పం, రాజోపచార సేవలతో ఆలయ ప్రాంగణం భక్తి తరంగాలతో నిండిపోయింది. శ్రీశ్రీశ్రీ సర్వేశ్వర అంబికా శియోగి స్వామీజీ అమృత ప్రవచనం భక్తులకు ఆధ్యాత్మికానందం పంచింది. కార్యక్రమం అనంతరం తీర్థప్రసాదం, అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తజనం కలిసి మహోత్సవాలను విజయవంతం చేశారు.

# ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ ద్వారా విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారంపై పర్యవేక్షణ

## ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్



**సందేశం టైమ్స్ ఆదిలాబాద్, డిసెంబర్ 06:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐ.టి.డి.ఎ.) పరిధిలో గల 4 జిల్లాలు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ లలోని గిరిజన పాఠశాలలు/ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఐ.టి.డి.ఎ. పల్స్ యాప్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ సక్రమంగా అమలు చేయడానికి యాప్ ను ప్రారంభించడం చేయడం జరిగిందని, ఈ యాప్ ద్వారా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు/ వసతి గృహ సంక్షేమ అధికారులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం ఫోటోలు యాప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు యాప్ ను ఉపయోగించి ఫోటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు యాప్ ను ఉపయోగించి ఫోటోస్ అప్లోడ్ చేస్తున్నారని, ఈ ఫోటోలు, వివరాలను నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ లో ఏవైనా సమస్యలు ఉన్నచో ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందని, ఆహారంలో నాణ్యత, పరిశుభ్రతను నిర్ధారించడానికి ఫోటోలను అప్లోడ్ చేసిన తర్వాత రోజు వారీగా ప్రాజెక్టు అధికారి పేషి స్వయంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు/ వసతి గృహ సంక్షేమ అధికారులు "ఎ.ఐ." ద్వారా అప్లోడ్ చేసిన ఆహార పదార్థాలు, నాణ్యతను పర్యవేక్షించడం జరుగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# అభివృద్ధి పేరిట అంబేద్కర్ విగ్రహాలను కూల్చివేస్తానంటే సహించేది లేదు

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు



**సందేశం టైమ్స్ గోదావరిఖని, డిసెంబర్ 06:** గోదావరిఖని పట్టణంలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు ఎన్టిపిసి రామగుండం అంతర్గాం లో గల అంబేద్కర్ విగ్రహాలను, గోదావరిఖని పట్టణంలోని జ్యోతిరావు పూలే జగ్జీవన్ రామ్ విగ్రహాలను కూల్చివేసేందుకు, సన్న హాలు చేస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం దృష్టికి వచ్చిందని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు అన్నారు, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రాజ్ ఠాకూర్,. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వేసేందుకు తొలగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు శనివారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడారు,, గోదావరిఖని పట్టణంలోని కూరగాయల మార్కెట్ ముందు గల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూల్చి వేయించిన ఎమ్మెల్యే ఆ విగ్రహాన్ని ఇప్పటికి కూడా కూరగాయల హోల్ సేల్ మార్కెట్లో ఏర్పాటు చేయించలేదన్నారు , గత కొద్ది నెలలుగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు గల డాక్టర్ బి.ఆర్ విగ్రహాన్ని కూల్చివేయడంతోపాటు, తన నియోజకవర్గ పరిధిలోని ఎన్టిపిసి రామగుండం మజీద్ టర్నింగ్, అంతర్గాం, మండలాలలోని విగ్రహాలను, గోదావరిఖని పట్టణంలోని బాబు జగ్జీవన్ రావ్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను తొలగించేందుకు కూడా అంతర్గతంగా మేనిఫెస్టోను తయారు చేసుకొని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు,5 కొంతమంది దళిత సంఘాల్లో పనిచేస్తున్న జోకుడు నాయకులు ఇస్తున్న,తప్పుడు సమాచారంతో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులపై వారు చేస్తున్న కార్యక్రమాలపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అపార్థంచేసుకుంటున్నారని అన్నారు, గత 35 సంవత్సరాలుగా ఇలాంటి పైరవీలు వ్యక్తిగత స్వలాభం7 లేకుండా దళిత బహుజన వర్గాల సామాజిక సాంస్కృతిక విద్య రాజకీయ చైతన్యవంతం కోసం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పనిచేస్తున్నారు అన్నారు, నవభారత రాజ్యాంగ నిర్మాత దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల కూల్చివేతలు తొలగింపుల విషయంలో దళిత అణగారిన వర్గాల జాతికి ఉపయోగపడని నాయకుల మాటలను విని తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు, మీ నుండి గాని ప్రభుత్వం నుండి గాని ఇప్పటివరకు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం వ్యక్తిగతంగా కానీ కుటుంబపరంగా కానీ ఎలాంటి లబ్ధి పొందలేదు అన్నారు, గత పాలకుల హయాంలో కూడా ప్రభుత్వం నుండి గని పాలకుల నుండి గని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం లో పనిచేస్తున్న ఏ ఒక్కరు కూడా లబ్ధి పొందలేదు అన్నారు, మీరు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు కానీ అభివృద్ధి పేరిట అంబేద్కర్ విగ్రహాలను కూల్చివేస్తానంటే సహించేది లేదన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన యువజన సంఘంలో పనిచేస్తున్న,ప్రతి నాయకునితో మీకు వ్యక్తిగతంగా సంబంధాలు ఉన్నాయని ఏదైనా నిర్ణయం తీసుకునేటప్పుడు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించాలన్నారు, అదేవిధంగా లింగాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న లేదార్ ఇండస్ట్రీ ఏర్పాటు విషయంలో కూడా కూడా దళిత యువతకు ఉపయోగపడే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతను జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి కన్వీనర్ పులి మోహన్, హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్,,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు బూడిద మహేందర్, పంజా అశోక్, గొర్రె నర్సింగరావు,, ఆకునూరి బాల అంకుష్, దుబాసి బొందయ్య, గద్దల శశిభూషణ్, పెగడపల్లి నారాయణ, బొచ్చు శంకర్ పానుగంటి రాజలింగం పోగుల రంగయ్య,, పుల్లూరు మహేందర్ శనిగరం చంద్రశేఖర్ దొమ్మటి శేఖర్,,, కరీం, నవాబ్, కాశి పాక రాజమౌళి, కలువల మహేందర్, బూడిద సమ్మయ్య, రామగిరి రమేష్,తదితరులు పాల్గొన్నారు




# బిగ్రామాల సమగ్ర అభివృద్ధి సర్కార్ లక్ష్యం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**సందేశం టైమ్స్ మానకొండూర్, డిసెంబర్ 06:** మానకొండూర్ నియోజకవర్గం గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి పర్చాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్, రామకృష్ణ కాలనీ లో సర్పంచ్ అభ్యర్థులతో కలిసి పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధిపై దృష్టి సారించిందన్నారు. గ్రామాల అవసరాల మేరకు పనులు మంజూరు చేస్తూ అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నదన్నారు. అసంపూర్తి పనుల పూర్తి చేయించడమే కాకుండా కొత్త పనులు చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల కొనసాగింపు కోసం పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను సర్పంచులు,వార్డు సభ్యులుగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. సర్పంచులుగా ఎన్నికయ్యే వారికి అభివృద్ధి పనుల విషయంలో తోడ్పాటునం దిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మానగర్ సర్పంచ్ అభ్యర్థి భైరి చంద్రమౌళి, రామకృష్ణ కాలనీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దావు సుజాత-సంపత్ రెడ్డి, 8వ వార్డు అభ్యర్థి మాచర్ల అంజయ్య, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కుంట రాజేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు అలువాల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి ఎల్లారెడ్డి, దుర్గాప్రసాద్, గూడ కమలాకర్, ఈగ లింగయ్య, అంకూసు, సోమయ్య, అశోక్, కేతిరెడ్డి ప్రభాకర్, లింగారెడ్డి, బి.శ్రావణ్, చందా చంద్రశేఖర్, సుధాకర్, ప్రభాకర్ రాజు, రజనీ, రమ, బూతం అనిల్, తూర్పాటి శ్రీనివాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీలలో అవ గాహన కార్యక్రమాలు



**సందేశం టైమ్స్ అశ్వారావుపేట, డిసెంబర్ 06:** అశ్వారావుపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామీణ ప్రజల్లో ఎన్నికల ప్రవర్తనా నియమా వళి పైఅవగాహన పెంచేందుకు అశ్వారావుపేట పోలీసు అధికారు లు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీఐ పి నాగరాజు ఆధ్వర్యం లో పోలీసులు మండల పరిధిలోని పలువురు గ్రామాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఊట్లపల్లి, వేదాంత పురంగాం గూడెం అ నంతారం గ్రామ పంచాయతీలను అధికా రులు సందర్శించారు. గ్రామా ల్లోకి చేరుకున్న వెంటనే ప్రజలతో ప్ర త్యక్షంగాసమావేశమైస్వేచ్ఛా యు త ఎన్నికల కోసం పాటించాల్సిన ని యమాలు నిబం ధనలు వివరించారు. ఎన్నికల సమయంలో రాజకీయ నా యకులులేదాపార్టీ కార్యకర్తలుతర చుగా చేసే పొరపాట్లు ప్రజలకు కలిగే అపోహలుచట్టపరమైన జాగ్రత్తలు తదితర అంశాలపై గ్రామస్థులకు స్ప ష్టమైన అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నగదు 22 బ హుమతులు మద్యం పంపిణీ, ఓటర్ల పైఒత్తిడి అక్రమ సమావేశాలు అనుమతి లేకుండా ప్రచారం నిర్వహించ డంవంటి చర్యలు చట్టరీత్యానేరాలు. ప్రజలు ఇలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలి ఎవరు చేస్తున్నా వెం టనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అని తెలిపారు. అలాగే గ్రామాల్లో ఎన్నికల శాంతి భద్రతలు కాపాడటా నికి పోలీసులు నిత్యం పర్యవేక్షణ చేపడుతున్నారని చెప్పారు. ప్రతి ఓటరు స్వేచ్ఛగా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఓటు హక్కును వినియో గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ ఐ లు టి. యయాతి రాజు కె అఖిల పాల్గొని గ్రామస్థులకు చట్టపరమైన అం శాలను వివరిస్తూ ప్రజల సందేహా లు నివృత్తి చేశారు. గ్రామ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు యువత సంఘాలు మహిళా స్వసహా య సంఘల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల్లో నిత్య జీవితాన్ని ప్రభావి తం చేయకుండా శాంతియుత ఎన్నికలు జరిగేలా పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు ప్రశంసలు తెలిపారు.

## ఘనంగా డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**సందేశం టైమ్స్ హన్మకొండ డిసెంబర్ 06** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ. డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు ఉదయం స్థానిక పరకాల పట్టణంలోని సి ఎస్ ఐ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో జరుగగా, డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రశాంగించారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ శాసన సభ్యులు మొలుగురి బిక్షపతి, ఏ ఎమ్ సి ఛైర్మెన్ చందుపట్ల రాజిరెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మెన్ కొలుగురి రాజేశ్వర్ రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోద అనితా రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,టీపీసీసీ ఎస్ సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, మాజీ ఎంపీపీ లు పావుశెట్టి సుకన్య వెంకటేశ్వర్లు, పాడి కల్పనా ప్రతాప్ రెడ్డి, ఏ జి పి మెరుగు శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, మడికొండ సంపత్ కుమార్, , , నాయకులు బొచ్చు భాస్కర్, పాలకుర్తి శ్రీను, బొచ్చు రవి, గొట్టె రమేష్, మడికొండ చెంగల్,గూడెల్లి సదన్, గోవిందు సురేష్, బొచ్చు జెమిని, దేవు శ్రీను, నిడిగొట్టి శంకర్, ఒంటెరు వరుణ్, దుప్పటి బాబురావు, బొచ్చు జితేందర్, ఒంటెరు రాజమౌళి, మడికొండ జీవన్, మంద శ్యామ్, మంద నరేష్, మంద ఆనంద్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు మడికొండ ప్రశాంత్, సి ఎస్ ఐ పాస్టర్లు రెవ. ప్రత్యూష్ బాబు కురియన్, రెవ. సుధాకర్, గుర్రం సత్యనందం, దాసు, మొగిలి, ఎలియా, సాల్మన్ రాజ్, మడికొండ దిలీప్, మడికొండ మొగిలి, మడికొండ రాజు, మడికొండ మహేష్, మద్దెల భద్రయ్య, విద్యాలయ పాఠశాల యాజమాన్యం గోపి , టీచర్లు, విద్యార్థులు, మహిళలు, యువకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రం సుగుణక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు



**సందేశం టైమ్స్ ంబ్బెన, డిసెంబర్ 06:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై శనివారం కాంగ్రెస్‌లో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్యా రమేష్ ఆధ్వర్యంలో జరిగిన చేరికల కార్యక్రమంలో కొత్తగా వచ్చిన వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన, అభివృద్ధి పథకాలపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని, బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్ వైపు పెద్ద ఎత్తున కార్యకర్తలు వస్తున్నారని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ఇలాంటి చేరికలు మరింత ఊపునిస్తాయని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ కొందరివారు కాదు అందరివారు.



**సందేశం టైమ్స్ మోహినబాద్, డిసెంబర్ 06:** మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కొవ్వొత్తుల వెలుగులో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ , అంబేద్కర్ సంఘం నాయకులు హర్ష, నిఖిల్,నగేష్, చందు , జగన్, తదితరులు పాల్గొన్నారు.

## ఏబివిపి హుస్నాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**సందేశం టైమ్స్ హుస్నాబాద్, డిసెంబర్ 06:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంసాని రాకేష్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎన్నో సమస్యలను ఎదుర్కొని అవమానాలను తట్టుకొని తన కటోర శ్రమతో సమాజంలో ఒక గొప్ప స్థానాన్ని అదిరోహించిన గొప్ప వ్యక్తి. ఆ తరువాత సమాజంలో ఉన్నటువంటి అసమానతలను రూపుమాపడానికి. సమానత్వాన్ని నెలకొల్పడానికి. ఎంతో కృషి చేశారు. అట్లాగే కులమత బేధాలు లేకుండా లింగ భేదాలు లేకుండా. సమాజమంతా ఒక్కటే అని చాటి చెప్పినటువంటి ఆ మహానీయుడు వర్ధంతి రోజు సామాజిక సమరత దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. కాబట్టి మనమంతా కూడా ఆ మహానీయుని ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం పెంపొందించే దిశగా అడుగులు వేయాలని తెలియజేశారు. ఈ దేశంలో అంబేద్కర్ గారిని కొంతమంది ఒకే కులానికి ఒకే మతానికి చెందిన వాడిగా చిత్రీకరిస్తూ అంబేద్కర్ స్థాయిని తగ్గించే కుట్రలు చేస్తున్నారు. కానీ అంబేద్కర్ గారు ఒక కులానికో ,మతానికో చెందినవాడు కాకుండా అంబేద్కర్ భారతదేశంలో ఒక సంపద, అంబేద్కర్ భారతదేశ యొక్క గౌరవం కాబట్టి భారతదేశంలో ఉన్నటువంటి అందరు కూడా అంబేద్కర్ ని గౌరవిస్తూ వారి యొక్క ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత 77 సంవత్సరాలుగా విద్యార్థి సంఘం అయినటువంటి ఏబీవీపీ కులాలకులను కడిగేద్దాం అంబేద్కర్ గారి ఆశయాలు సాధిద్దాం అనే నినాదంతో ఈ దేశంలో సమానత్వం కోసం పనిచేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, నగర సంయుక్త కార్యదర్శి అంజి, నగర కార్యవర్గ సభ్యుడు సంతోష్, మరియు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల కార్యదర్శి అభిలాష్, కళాశాల సంయుక్త కార్యదర్శి అఖిల్, కార్యకర్తలు అజయ్,సురేష్,వెంకటేష్, మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది....

## నిమ్నవర్గాలకు హక్కులు కల్పించిన గొప్ప మహానుభావులు డా. బి.ఆర్. అంబేద్కర్ గారు



**సందేశం టైమ్స్ హుస్నాబాద్, డిసెంబర్ 06 :** భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ నాయకులతో కలిసి హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఆయన ఈ దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి,హుస్నాబాద్ మండల మాజీ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, శక్తి కేంద్ర ఇంచార్జ్ నారోజు నరేష్, బీజేపీ నాయకులు బోనగిరి రాజేష్, రవి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కి వినతి



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 6డిసెంబర్** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ..సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు తిన్న తర్వాత తాగడానికి నీళ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులే స్వయంగా నీళ్లు కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి ఉంది. విద్యార్థులకు వాష్రూమ్స్ లేక విద్యార్థులు బయటకు వెళుతున్న పరిస్థితి ఉందన్నారు. కాబట్టి విద్యార్థులకు కావలసిన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐటిఐ కళాశాల విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేక విద్యార్థులు రూమ్ రెంటుకు తీసుకొని రూమ్ రెంట్ కట్టలేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి ఐటిఐ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ వసతి కేటాయించాలన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కె.వి.ఎల్.ఎన్ రెడ్డి, మోయిజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 6డిసెంబర్ మెదక్** జిల్లాలో పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. పాపన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యా సామర్థ్యాలను పరీక్షించిన అనతరం పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు ప్రతిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లో: ప్రజావాణి కార్యక్రమం తాత్కాలిక రద్దు



గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రకటించారు. డిసెంబర్ 17 వరకు గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో, ఈ కాలంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడదని తెలిపారు. జిల్లా ప్రజలు దీనిని గమనించి ఫిర్యాదులు సమర్పించేందుకు కలెక్టర్ కార్యాలయానికి సోమవారం రాకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన వెంటనే ప్రజావాణి కార్యక్రమాన్ని మునుపటిలానే తిరిగి ప్రారంభిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

## కబడ్డీ,వాలీబాల్‌లో ఇటిక్యాల మోడల్ స్కూల్ డబుల్ గోల్డ్



**సందేశం టైమ్స్ రాయికల్, డిసెంబర్ 06 :** మామిడిపెల్లి లక్ష్మణ్ శుక్రవారం,శనివారం జరిగిన పిఎం శ్రీ స్కూళ్ల ఆటల పోటీల్లో ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభా పతాకం ఎగురవేశారు. జగిత్యాల జిల్లా స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో జిల్లాలోని 16 పీఎం శ్రీ స్కూళ్లకు చెందిన విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, 100 మీటర్ల పరుగులు, షాట్‌పుట్, లాంగ్ జంప్ వంటి విభాగాల్లో పాల్గొన్నారు. ఈ క్రీడల్లో ఇటిక్యాల మోడల్ స్కూల్ బాలురు, బాలికలు అద్భుత ప్రతిభ కనబరిచి కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించారు. ఈ అసాధారణ విజయంతో పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం అని ప్రిన్సిపాల్ పుదరి నర్సయ్య తెలిపారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించి విజయాలు సాధించడంలో కీలక పాత్ర పోషించిన వ్యాయామ ఉపాధ్యాయుడు వంగల కిషోర్ కుమార్ ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006